రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి


కాళ్ల: సీసలి పాఠశాలలో క్రిస్మస్ కేకు కట్ చేసి తినిపిస్తున్న డీఈఓ వెంకటరమణ


భీమవరం: పీఎస్ఎమ్ గరల్స్ హైస్కూల్లో గణిత ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం


భీమవరం అర్బన్: అనాకోడేరులో రేపాక వెంకన్నబాబును సత్కరిస్తున్న దృశ్యం

కాళ్ల: శ్రీనివాస రామానుజన్ చిన్న వయసులో మరణించినప్పటికీ తను జీవించిన కాలంలో గణితంలో చేసిన అద్భుతాలు, సాధించిన విజయాలు, చేసిన పరిశోధనలను నేటి బాలబాలికలు ఆదర్శంగా తీసుకుని మంచి అభివృద్ధిని సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ అన్నారు. మండలంలోని సీసలి మండల పరిషత్ స్పెషల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన గణిత దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ బాబ్జీ గారికి సంతాపం ప్రకటించి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. అనంతరం పాఠశాలలో క్రిస్మస్ కేక్ కట్ చేసి వేడుకలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తయారు చేసిన గణిత బోధనోపకరణాలను పరిశీలించి అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓలు రవీంద్ర, కనకరాజు, హెచ్ఎం ఏవీ సుబ్బరాజు, టీఆర్ఎంకే స్వామి తదితరులు పాల్గొన్నారు.

గణిత ఉపాధ్యాయులకు సత్కారం

భీమవరం: గణిత శాస్త్రం మేధస్సుకు పదు వంటిదని భీమవరం పొట్టిశ్రీరాములు మునిసిపల్(పీఎస్ఎమ్) గరల్స్ హైస్కూల్ ఇన్‌ఛార్జ్ హెచ్ఎం వారణాసి రాధాకృష్ణ అన్నారు. గణిత మేధావి, శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు పోటీలు, 7 గురు గణిత ఉపాధ్యాయులకు సత్కార కార్యక్రమాలను అరసవల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు అరసవల్లి సుబ్రమణ్యం మాట్లాడుతూ రామానుజన్ జయంతి వారోత్సవాలు నిర్వహించడం, గణితానికి సంబంధించిన సామగ్రిని విద్యార్థులకు అందించడం ఆనందదాయకమన్నారు. ఉపాధ్యాయులు మహాలక్ష్మి, మెర్సీ, సౌజన్య, సుధ, పార్వతి, బేగం, స్వప్నలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్యం వరకు విద్యార్థిగానే నేర్చుకోవాలి

భీమవరం అర్బన్: చిరుప్రాయం నుంచి వృద్ధాప్యం వరకు విద్యార్థిగానే జ్ఞాన సముపార్జన చేసుకుంటూనే ఉండాలని ప్రధానోపాధ్యాయులు బి. వెంకటేశ్వర్లు అన్నారు. భీమవరం మండలంలోని అనాకోడేరు గ్రామంలో డీఎన్నార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు గణిత శాస్త్రంలో పట్టు సాధిస్తే అనేక రంగాలలో ఉద్యోగావకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. అనంతరం ఇటీవల శ్రీకాకుళంలో ఏపీఎమ్ఎఫ్, ఏపీకాస్ట్ అధ్వర్యంలో నిర్వహించిన గణిత పోటీలలో హైస్కూలులో గణిత శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయుడు రేపాక వెంకన్న ఇన్నోవేటివ్ పేపర్ ప్రెజెంటేషన్‌లో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధించడంతో ఆయనను సత్కరించారు. పదో తరగతి విద్యార్థులకు గణిత మెటీరియల్, ఆ శాస్త్రంలో రాణించివారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోసూరు రాజేష్ కుమార్ రాజు, చిట్టాల శ్రీనివాస్, పీసీ కమిటీ చైర్మన్ గూడపాటి మిల్టన్ పాల్గొన్నారు.

రాయకుదురులో..

వీరవాసరం: భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని రాయకుదురు జిల్లా పరిషత్ హైస్కూల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు యూవీ సుబ్బరాజు, కేవీడీ ప్రసాద్, ఆర్.తులసీప్రదీప్, సాకా వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆడుదాం ఆంధ్రపై అవగాహన


ఆడుదాం ఆంధ్ర అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, అధికారులు

కాళ్ల: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలని కాళ్ల ఎంపీపీ పెన్మెత్స శిరీష విశ్వనాథరాజు, జెడ్పీటీసీ సభ్యుడు వచ్చిగోళ్ళ సోమేశ్వరరావు కోరారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమముపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎలక్షన్ బీఎల్ఓలు, ఆయుష్మాన్ భారత్, ఈ-కేవైసీ, ఆరోగ్య శ్రీ, యప్ డౌన్లోడ్, లాగిన్ విషయాలపై పంచాయితీ కార్యదర్శులకు అధికారులు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భక్తాంజనేయ స్వామి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు


బందోబస్తు ఏర్పాట్లపై మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనాథ్

వీరవాసరం: శ్రీ రామ భక్తాంజనేయ స్వామి ఉత్సవాల వద్ద ప్రత్యేక పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని భీమవరం డీఎస్పీ బి శ్రీనాథ్ తెలిపారు. నందమూరి గరువు లోని శ్రీ రామ భక్తాంజనేయ స్వామి వారి ఉత్సవ ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు ఏర్పడకుండా ఉత్సవ కమిటీ, పోలీస్ యంత్రాంగం, రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. సమావేశంలో సీఐ వై.సత్య కిషోర్ ఎస్సై పి.రమేష్ ,సర్పంచ్ మేకల వెంకట చలపతి, ముద్రగడ యేసు రాజు, కొప్పినీడి శ్రీనివాస రావు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర స్థాయి తెలుగు సదస్సు

పెనుగొండ: ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాలలో రాష్ట్రస్థాయి తెలుగు సదస్సును శనివారం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సదస్సులో విద్యా నైపుణ్యతలో మాతృభాష ప్రాధాన్యత అంశంపై చర్చిస్తామన్నారు. విశ్రాంత ఆచార్య ఆర్ఎస్ఎస్ ఆర్.మోహనరావు రాసిన పురాణగాథలహరి పుస్తకాన్ని ఆవిష్కరిస్తామని వివరించారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ, కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు సిరాని సూర్యనారాయణ, కరస్పాండెంట్ డాక్టర్ కేఆర్ రాజు, ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయి శ్రీనివాస్ పాల్గొంటారన్నారు.

క్యాన్సర్ విషయంలో అప్రమత్తత అవసరం


నరసాపురం: క్యాన్సర్ వ్యాధి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యురాలు మాదంశెట్టి పద్మావతి సూచించారు. శుక్రవారం శ్రీసూర్యా కళాశాలలో రోటరీ క్లబ్ అధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహనా సదస్సుల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంతో పోలిస్తే క్యాన్సర్ నిర్ధారణకు అనేక వైద్య సదుపాయాలు వచ్చాయన్నారు. కేవలం అవగాహన లేకపోవడంతో అత్యధికులు క్యాన్సర్ బారిన పడుతున్నారని చెప్పారు. 10 నుంచి 45 సంవత్సరాల వయస్సులోపు మారికి స్క్రీనింగ్ టెస్టులు ద్వారా ముందు దశలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తించవచ్చిని వివరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మాజీ, రోటరీక్లబ్ అధ్యక్షురాలు గన్నాబత్తుల సత్యవతి, ట్రెజరర్ బొమ్మిడి సూర్యకుమారి, కార్యదర్శి అనసూయ పాల్గొన్నారు.

గ్యాస్ గోడౌన్ తొలగించాలని నిరసన


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి భీమారావు

ఉండి: జనావాసాల మధ్య నుంచి గ్యాస్ గోడౌన్‌ను తొలగించాలంటూ సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న గోడౌన్‌పై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వై.శ్రీనివాసుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, ఎం.సీతారాం, సనపల శ్రీను, కోన గొల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు


భక్తుల క్యూ లైన్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

కాళ్ల: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కాళ్లకూరులో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి మోహా అరుణ్ కుమార్ శుక్రవారం విలేకరులకు చెప్పారు. శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున 3 గంటల నుంచి భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకోవడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. అలాగే ఆలయం ప్రాంగణంలో కూడా పలు పూల మొక్కలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

పెదకాపవరం జెడ్పీ ఉన్నత పాఠశాల అన్నింటా అద్భుతం


ల్యాబ్ పరికరాల్ని పరిశీలిస్తున్న ప్రాథమిక విద్య జాయింట్ డైరెక్టర్ విజయ భాస్కర్

ఆకివీడు: ఆధునిక సాంకేతిక విద్యా విధానంతో అన్ని హంగులూ సమకూర్చుకుని మెరుగైనవిద్యా బోధనను మండలంలోని పెదకాపవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అందిస్తుందని ప్రాథమిక విద్య జాయింట్ డైరెక్టర్, స్టేట్ అకాడమిక్ మానటరింగ్ అధికారి విజయ భాస్కర్ చెప్పారు. పాఠశాలను శుక్రవారం ఆయనతో పాటు రాష్ట్ర సమగ్ర శిక్ష, సాల్ట్ ప్రోగామ్‌కు సంబంధించిన ప్రతినిధులు సందర్శించారు. మౌలిక వసతుల్ని పరిశీలించి, వాటి వినియోగాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ విలేకర్లతో మాట్లాడుతూ పాఠశాలలో 7 ఐఎఫ్‌డీ ప్యానల్స్, ఐదు స్మార్ట్ టీవీల ద్వారా విద్యా బోధన అద్భుతంగా ఉందని చెప్పారు. పదో తరగతి విద్యార్థుల సామర్థ్యం బాగుందన్నారు. ఐఎఫ్‌డీ ప్యానల్‌ను విద్యార్థులు కూడా ఉపయోగించడం అభినందనీయమన్నారు. ట్యాబ్‌ల ద్వారా విద్యా బోధనలో మంచి అవగాహనను విద్యార్థులు పొందుతున్నారని చెప్పారు. ఫర్నిచర్ వినియోగం, మంచినీటి సౌకర్యం, సోలార్ విద్యుత్ వినియోగంపై ఆయన సంతృప్తి వ్యక్తంచేశారు. విద్యాభివృద్ధి పరికరాలు, ఇంగ్లీష్, సైన్సు ల్యాబ్‌ల పనితీరు, విద్యార్థుల వినియోగం బాగుందన్నారు. విద్యార్థులు రాసిన ప్రశ్న పత్రాల్ని పరిశీలించి విద్యార్థుల సామర్థ్యంపై ఆయన సంతృప్తి వ్యక్తంచేశారు. పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలు, వాలీబాల్, షెటిల్ కోర్టులు వినియోగం పట్ల విద్యార్థులను అభినందించారు. పెదకాపవరం జెడ్పీ స్కూల్ పలు పాఠశాలలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రాథమిక స్థాయిలో 3,4,5 తరగతుల విద్యార్థులకు మరింత బోధనా సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించినట్లు విజయ భాస్కర్ చెప్పారు. పాఠశాలను నాడు-నేడులో అభివృద్ధి, కొత్త ఫర్నిచర్, కంప్యూటర్, ఇంగ్లీష్, సైన్సు ల్యాబ్‌లను విద్యార్థులు వినియోగిస్తున్న తీరును బృందానికి హెచ్ఎం బందెల కాళహస్తీశ్వరుడు వివరించారు. కార్యక్రమంలో సాల్ట్ ప్రోగ్రామ్ మేనేజర్ బాబూరావు సత్తార్, ఎస్ఎస్ అభియాన్ నుంచి కె.శారద కుమారి, ఎస్.ప్రసాదరావు, టీ.మహ్మద్ ఇస్మాయిల్, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధి నళినీ కుమార్ మిశ్రా, జిల్లా అకడమిక్ మోనటరింగ్ అధికారి అందే రామ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం దారుణం

భీమవరం: పార్లమెంట్‌పై జరిగిన దాడి ఘటనను ప్రశ్నించిన ఎంపీలను అప్రజాస్వామికంగా సస్పెండ్ చేయడం పార్లమెంట్ చరిత్రలోనే చీకటి అధ్యాయమని సిపిఐ, సీపీఎం, ఫార్వర్డ్ పార్టీల జిల్లా కార్యదర్శులు కోనాల భీమారావు, బి.బలరామ్, లంక కృష్ణమూర్తి విమర్శించారు. పార్లమెంటు ఉభయ సభల్లో 146 మంది ఎంపీలు సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఇండియా కూటమి దేశ వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం భీమవరం బస్ కాంప్లెక్స్ వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాం ప్రసాద్, మల్లుల శ్రీనివాసరావు, వైబీఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.2.75 లక్షలు

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక శ్రీరామపురంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉన్న స్వామి వారి హుండీ ఆదాయం రూ.2,75,941 లభించినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి దండు కృష్ణంరాజు తెలిపారు. ఈ నెల 17 నుంచి 21 వరకు భక్తులు స్వామివారి సమర్పించిన కానుకలు శుక్రవారం లెక్కించామని వివరించారు. కార్యక్రమంలో ఈఓ తోట శ్రీనివాస్, దేవదాయ శాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ సెలెక్షన్స్‌లో విద్యార్థుల ప్రతిభ

భీమవరం: స్థానిక శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు 12 మందికి మల్టీనేషనల్ కంపెనీలో క్యాంపస్ సెలెక్షన్స్‌లో ఉద్యోగాలు వరించాయని కళాశాల డైరెక్టర్ ఎం.శ్రీనివాస్ చెప్పారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎ. అనురాధ విలేకరులతో మాట్లాడుతూ డిగ్రీ తృతీయ సంవత్సరం బీబీఏ, బీకాం చదువుతున్న విద్యార్థులకు రూ. 5.5 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలకు సెలెక్ట్ అయ్యారన్నారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను శ్రీనివాస్, అనురాధ, అకడమిక్ డైరెక్టర్ బీఏఎల్ నాయుడు తదితరులు అభినందించారు.

దళితులు ఐక్యంగా ఉండాలి

పెనుగొండ: దళితులంతా ఐక్యత కలిగి అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. శుక్రవారం ఆచంట వేమవరంలో జరిగిన సమావేశంలో పెనుమంట మండల మాల మహానాడు కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడుగా కుసుమే వెంకటేశ్వరరావు, కార్యదర్శులుగా నేలపూడి రత్నరాజు, కొంబత్తుల నాగరాజు, అలమూరు గ్రామ అధ్యక్షుడుగా మాత వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా పిల్లి ప్రదీప్‌కుమార్‌లను నియమించారు.

జగనన్న పాలనలోనే సంక్షేమ పథకాలు


29వ వార్డులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడే యుగంధర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక 29వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వార్డు ఇన్‌చార్జ్ పిప్పళ్ల నాని అధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల డిస్‌ప్లేను, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు అధ్యక్షతన నిర్వహించిన సభలో సభలో రేపూరి గోగురాజు, ఇంటి సత్యనారాయణ, గంటా సుందర్ కుమార్, చెల్లబోయిన సూర్య ప్రకాష్, కానబోయిన వెంకటరమణ, అల్లూరి శ్రీనాగవల్లి, కె.విజయదుర్గ, వెన్ను చంటి, ముత్యాల బుజ్జి, మెట్ట మురళి, బొర్రా వాసు, నాగిడి విజయలక్ష్మి, బాల పరమేశ్వరరావు పాల్గొన్నారు.

దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి


కొత్తపూసలమర్రులో మాట్లాడుతున్న ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు

భీమవరం అర్బన్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక జనసేన నాయకులు దిగజారుడు రాజకీయాలకు తెరలేపుతున్నారని మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెప్తారని ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు అన్నారు. భీమవరం మండలంలోని కొత్తపూసలమర్రు గ్రామంలో జనసేన నాయకులు టీడీపీ నాయకులను ఆ పార్టీలో చేర్చుకుని వైఎస్సార్ సీపీ నాయకులని ప్రచారం చేయడంతో దీనిపై వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు మాట్లాడుతూ జనసేన పార్టీలో చేరించి టీడీపీ నాయకులేనని ఒకరు మాత్రమే తమ పార్టీకి చెందిన వారని వైఎస్సార్ సీపీ నాయకులు కాదని దీనిపై గ్రామంలో రామాలయం వద్ద బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల అండతో బలంగా ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99.5 శాతం అమలు చేసి ప్రజల మనసుల్లో ఉన్నారన్నారు. అలాగే ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను విమర్శించే స్థాయి వీంది కాదని మండిపడ్డారు. సమావేశంలో సర్పంచ్ జల్లా కొండయ్య, ఎంపీటీసీ సభ్యుడు తిరుమాని తులసీరావు, రామాని శివాజీ వర్మ, తిరుమాని శ్రీను, ఒడుగు ముత్యాలరావు, నాగిడి నారాయణరావు, తిరుమాని బాలచంద్రరావు, బొమ్మిడి రాజేంద్ర, కొండరాజు, తిరుమాని కిరణ్, పిచ్చుకల రామకృష్ణ, జల్లా వెంకన్న, కొల్లాటి సోమరాజు, వీరబాబు, రేవు ఈశ్వరరావు పాల్గొన్నారు.

బిగ్ సర్వర్ల ద్వారా సమాచారాన్ని నిక్షిప్తం చేయాలి


అంతర్జాతీయ సదస్సును ప్రారంభిస్తున్న దృశ్యం

భీమవరం: నేటి సమాజంలో ఎంతో విలువైన సమాచారం అందుబాటులో ఉందని దానిని భవిష్యత్ పరిశోధనలకు ఉపయోగించుకునేందుకు బిగ్ సర్వర్ల ద్వారా సమాచారాన్ని నిక్షిప్తం చేయాలని ఖరగ్‌పూర్ ఐఐటీ ప్రొఫెసర్ ఎస్.బట్టాచార్య చెప్పారు. భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ అల్గరిథమ్స్ ఇన్ అడ్వాన్స్‌డ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పేరిట మూడు రోజులపాటు నిర్వహించే అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్న సమాచారానికి భవిష్యత్‌లో మరింత డిమాండ్ పెరిగి ధరలు అందుబాటులో లేకుంటే పరిశోధకులకు చాలా ఇబ్బంది ఎదురవుతుందని అందువల్లే కళాశాల స్థాయిలో బిగ్ సర్వర్ల ద్వారా సమాచారాన్నిక్షిప్తం చేస్తే పరిశోధకులకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందన్నారు. తాడేపల్లిగూడెం ఏపీ నిట్ సీఎస్ఈ హెడ్ కె.హిమబిందు, కళాశాల డైరెక్టర్ ఎం.జగపతిరాజు, ప్రిన్సిపల్ కేవీ మురళీకృష్ణంరాజు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెడ్ వి.చంద్రశేఖర్, ఆర్ అండ్ డీస్ పీఏ రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


సమాచార శాఖ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): త్యాగం, దయ, శాంతి వంటి గుణాలు ఇతరుల పట్ల కలిగి జీవించడమే నిజమైన క్రిస్మస్ అని, ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఈ క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని జిల్లా పౌర సంబంధాల అధికారి టి. నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని జిల్లా సమాచార శాఖ కార్యాలయంలో సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఆర్‌ఓ టి.నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ చాలా ప్రత్యేకమైనదని ఏ మతమైనా విశ్వశాంతినే బోధిస్తుందన్నారు. త్యాగం, దయ, శాంతి వంటి గుణాలు ఇతరుల పట్ల కలిగి జీవించడమే నిజమైన క్రిస్మస్ సందేశమని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఐఈ ఎస్.వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ కేటీఎంకే సత్యనారాయణ రాజు, పబ్లిసిటీ అసిస్టెంట్ చించిలి శ్రీనివాస నెహ్రూ, టైపిస్ట్ కె.జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ పీఎన్ రవితేజ, సిబ్బంది దేవరకొండ సోమరాజు, రెడ్డి వైశాలి, పి.వీర భద్రం, జె.రాజేష్ బాబు, పీవై రత్నాకర్, టి.రవితేజ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ రోగులకు సాయం

పాలకొల్లు అర్బన్: క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు ఆర్థిక సహాయం అందించారని ఫౌండేషన్ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకొల్లు మండలం చింతపర్రుకి చెందిన కుక్కల రామారావు, అలాగే భీమవరం పట్టణానికి చెందిన సుంకర రవి సుభాష్‌కి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయం చేశారని పేర్కొన్నారు. జి.సాయిబాబా, సూరిబాబు, సుంకర వెంకటరత్నం పాల్గొన్నారు.


వార్డు సచివాలయాల్లో ఈవీఎంలపై అవగాహన

పాలకొల్లు సెంట్రల్: ప్రతీ ఓటరు ఓటు వేసే యంత్రాలపై (ఈవీఎం) అవగాహన కలిగి ఉండాలని మునిసిపల్ సీనియర్ అసిస్టెంట్ పీఎన్ఎస్ఎస్ఆర్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం స్థానిక 10వ సచివాలయంలో ఓటర్లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న 14 సచివాలయాల వార్డు ప్రజలకు ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో జీవన ప్రమాణాలు మెరుగు

యలమంచిలి: ప్రతి మనిషి జీవన ప్రమాణాన్ని పెంచడంలో ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తుల పాత్ర అమోఘమైనదని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం మళ్ల సోని అన్నారు. గుంపర్రు, కాంబొట్లపాలెం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ రైతుల వ్యవసాయ క్షేత్రాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయంలో వినియోగించే జీవామృతం, కషాయాల తయారీ గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ క్రాంతి పథం సీసీ సత్యనారాయణ ప్రకృతి వ్యవసాయ రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జడ్డు అనంతలక్ష్మి, కుక్కల వరలక్ష్మి, కుక్కల లీలా కుమార్ పాల్గొన్నారు.

నైపుణ్యం మనిషికి వరం


కేవీకేలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ ప్రాజెక్టు మేనేజర్ పార్థసారథి

ఉండి: ప్రతి ఒక్కరిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి ఉపయోగించుకోవడం మనిషి ఒక వరం అని డీఆర్‌డీఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.పార్థసారథి అన్నారు. శుక్రవారం ఎన్నార్పీ అగ్రహారంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాల సభ్యులకు ఉన్నతి పాజెక్టుపై జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహకారంతో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ నైపుణ్యం ఉన్న యువతను గుర్తించి వారికి మరింత అవగాహన కల్పించి వారికి ఉపాధి కల్పించడం లేదా స్వయం సంస్థలను స్థాపించేటట్లు చేయడం తమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఏలూరు, పెదమైనవానిలంక, నరసాపురంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. వీటి ద్వారా వివిధ రంగాల్లో యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.మల్లికార్జునరావు, డ్వామా ఏపీడీ వి.విజయలక్ష్మి, శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.దెబోరామెస్సియానా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి హిందువూ ధర్మ సంరక్షణకు కృషి చేయాలి

పెనుగొండ: యావత్ హిందూ సమాజం ధర్మ సంరక్షణ కోసం కృషి చేయాలని కన్యాకుమారి వివేకానంద కేంద్ర ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల కనీవ్వనర్ సదాశివ అన్నారు. శుక్రవారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెనుగొండ త్యాగరాజ గాన సభలో మండలంలోని భజన, కోలాటం, సత్సంగం, హిందూ బంధువులతో హిందూ ధార్మిక సమ్మేళనం నిర్వహించారు. హిందూ ధర్మ ప్రచారంలో భజన బృందాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వారే శ్రీనివాస కోలాట మండలి బోడపాటి బేబీ కనక రాజ్యలక్ష్మి, సమరసత సేవా ఫౌండేషన్ గోదావరి విభాగ్ సంయోజక్ చింతాకుల గోపాల కృష్ణ, దంపనబోయిన మోహన్ కృష్ణ, చప్పా వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.